ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

కడప : fb.com/vaartha

PUBLISHED FROM KADAPA, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

30-12-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 330, పేజీలు : 8+4 వెల : 6.50


## 54 రష్యా క్షిపణులను కూల్చివేసిన ఉక్రెయిన్

5లో

## విమానంలో కొట్టుకున్న ప్రయాణికులు

# ఫోరెన్సిక్ వర్సిటీ ఇవ్వండి

● కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కోరిన సిఎం జగన్ ● ఈ వర్సిటీకి స్థలం ఇస్తాం ●రైతులకు చేస్తున్న సాయాన్ని అమిత్‌షాకు వివరించిన సిఎం

**విజయవాడ,డిసెంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో నేషనల్ ఫోరెన్సిక్ సైనెస్ యూనివర్శిటీ (ఎన్ఎఫ్ఎస్‌యు) ఏర్పాటు చేయాల్సిందిగా సిఎం జగన్ కేంద్రమంత్రి అమిత్‌షాకు విజ్ఞప్తి చేసారు. ఢిల్లీ పర్యటనల్లో బాగా సిఎం జగన్ అమిత్‌షాను కలుసుకున్నారు. నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్శిటీని ప్రపంచస్థాయి విద్యను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం గుజరాత్ రాష్ట్రంలోని గాంధీనగర్ కేంద్రంగా ఏర్పాటు చేసింది. ఢిల్లీ, గోవా, త్రిపురల్లో క్యాంపస్‌లు కూడా స్థాపించింది. జాతీయ ప్రాముఖ్య దృష్ట్యా ఫోరెన్సిక్స్ సైన్స్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్, సెక్యూరిటీ బిహేవియరల్ సైన్స్,క్రైమ్ ఇన్వెస్టిగేషన్,సెక్యూరిటీ బిహేవియర్ సైన్స్, క్రిమినాలజీ రంగాల్లో పరిశోధనలు నిర్వహిస్తూ ఫోరెన్సిక్ నిపుణుల కోసం పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా ఉన్న కొరతను సైతం తీరుస్తూ, కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా క్రిమినల్ జస్టిస్ ఇనిస్టిట్యూట్‌లను బలోపేతం చేయడంపై దృష్టి పెట్టింది.

ఈ నేపథ్యంలో దక్షిణ భారత దేశంలో ఫోరెన్సిక్ రంగంలో సేవలందించే అటువంటి సంస్థలేని లోటు దానిని ఏర్పాటు చేయాల్సిన అవశ్యకతను కేంద్రమంత్రి అమిత్‌షా దృష్టికి సిఎం జగన్ తీసుకుని వచ్చారు. ఇప్పటికే ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా ఉంటూ,విద్యారంగంలోను శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తిరుపతిలో నేషనల్ ఫోరెన్సిక్ సైనెస్ యూనివర్శిటీ క్యాంపస్ ఏర్పాటు అంశాన్ని పరిశీలించాలని హోంమంత్రిని జగన్‌కోరారు. ఈ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ≫6



గురువారం న్యూఢిల్లీలో అమిత్‌షాతో భేటీ అయిన సిఎం జగన్



గురువారం తిరుమలేశుని ధ్వజస్తంభం వద్ద మొక్కుతున్న సిజెఐ చంద్రచూడ్. చిత్రంలో టిటిడి చైర్మన్ సుబ్బారెడ్డి తదితరులు

2లో

## తిరుమలేశుని సన్నిధిలో సిజెఐ చంద్రచూడ్



# హైవేపై రన్‌వే..

### విమానం ట్రయల్‌రన్ సక్సెస్

### దక్షిణ భారతంలో తొలి ప్రయోగం

**ప్రభాతవార్త ప్రతినిధి - ఒంగోలు :** బాపట్ల జిల్లాలోని కొరిశపాడు మండలం పిచికలగుడి పాడు సమీపంలో 16వ నెంబరు జాతీయ రహదారిపై 4.1 కిలోమీటరు పొడవున 33 మీటర్ల వెడల్పున, కాంక్రీట్ ఎయిర్ స్ట్రిప్‌ను నేషనల్ హైవే అథారిటీ నిర్మించింది. ఈ నిర్మాణ పనులు ముగింపు దశకు చేరడంతో గురువారం భారత వాయుసేన అధికారులు నాలుగు ఫైటర్, ఎయిర్‌క్రాఫ్ట్‌లు ఒక ట్రాన్స్‌పోర్టు ఎయిర్‌క్రాఫ్ట్‌తో ఈ రన్‌వేపై ట్రైయిల్ రన్‌ను విజయవంతంగా పూర్తి చేసినట్లు ఎయిర్‌ఫోర్సు కమాండర్, గ్రూపు కెప్టెన్ ఎస్.ఆర్. చౌదరి ట్రైయిల్ రన్ అనంతరం ≫2

# మృతుల కుటుంబాలను ఆదుకుంటా

## మాజీ సిఎం చంద్రబాబు



రోడ్‌షోలో మరణించిన కార్యకర్తల కుటుంబాలను ఓదార్చుతున్న చంద్రబాబు

**ప్రభాతవార్త ప్రతినిధి - ఒంగోలు:** మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు గురువారం కందుకూరు నియోజకవర్గంలో వివిధ ప్రాంతాల్లో మృతుల కుటుంబాల ఇంటికి వెళ్లారు. రోడ్డుషోలో 8మంది మృతిచెందిన విషయం తెలిసిందే. వారిని ఓదార్చేందుకు, వారికి అండగా నిలచేందుకు చంద్రబాబు ఆయా ప్రాంతానికి వెళ్లి ఓదార్చారు. అంత్యక్రియల కార్యక్రమానికి హాజరయ్యారు. నెల్లూరు, ప్రకాశం జిల్లా టిడిపి నేతలతో పాటు స్థానిక నేతలను తీసుకెళ్లి ఆ కుటుంబాలకు అండగా నిలబడ్డారు. కందుకూరు మండలం ఒగూరు గ్రామానికి చెందిన గడ్డం మధు ఇంటికి వెళ్లారు. వాళ్ల తనయుడిని అక్కున చేర్చుకుని ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా విద్యనేర్పిస్తానని హామీ ఇచ్చారు. వారికి ఆర్థిక సాయం అందించారు. ఆ మండలంలోని కొండముడిసి పాలెం గ్రామానికి వెళ్లి సీనియర్ టిడిపి నేత కలవకూరి యానాది కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితో మాట్లాడారు. తన కుటుంబానికి టిడిపి నేతలు అండగా ఉంటారని భరోసానిచ్చారు. గుడ్లూరు మండలం అమ్మవారిపాలెం చిన్నకొండయ్య, ఆ మండలంలోని గుళ్లపాలెనికి ≫2

# విస్తరిస్తున్న కొత్త కరోనా!

## 2023లో మరింత వ్యాప్తి!

**న్యూఢిల్లీ, డిసెంబరు 29:** జనవరిలో భారత దేశంలో కరోనా కేసులు పెరిగే అవకాశం ఉన్నందున రాబోయే 40 రోజులు చాలా కీలకమైనవని, అప్రమత్తంగా ఉండాలని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. గత కరోనా వేవ్స్‌ను పరిశీలిస్తే, కొత్త వైరస్ వేరియంట్స్ తూర్పు ఆసియాను తాకిన 30-35 రోజుల తర్వాత భారత దేశంలో సమూహ వ్యాప్తి అయింది. ఇప్పుడు కూడా ఇదే ట్రెండ్ కొనసాగే అవకాశం ఉండడంతో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ≫2




# నియంత్రణ వైఫల్యంతో ఆవిరైన ప్రాణాలు



మృతిచెందిన కార్యకర్తలకు నివాళులర్పిస్తున్న చంద్రబాబు

## సంఘటనపై పోలీసులు కేసు నమోదు

## బాధితులకు బాసటగా జాతీయ, రాష్ట్ర, వివిధ పార్టీల నేతలు , ఆర్థిక సాయం ప్రకటన

**ప్రభాతవార్త ప్రతినిధి - ఒంగోలు:** నెల్లూరు జిల్లా కందుకూరు పట్టణంలో బుధవారం రాత్రి చంద్రబాబు రోడ్డుషో కార్యక్రమంలో జరిగిన తోపులాటలో 8మంది ప్రాణాలు రోడ్డుపైనే పోయాయి. ఈ ఘటనలో నేతలు, అధికారుల నియంత్రణలో వైఫల్యం చెందడంతో ఈ ఘటన చోటుచేసుకుందని పలువురు పేర్కొంటున్నారు. భారీగా జనసమీకరణ చేసిన టిడిపి నేతలు అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేయకపోవడం రోడ్లపైనే బ్యానర్లు కట్టడం, ఒకేసారి జనాలు రోడ్డుపైకి రావడం, వారిని అదుపు చేయలేకపోయారు. ఈ సమయంలో పోలీసులు కూడా లేకుండాపోయారు. దీంతో ఇటువంటి సంఘటన జరిగినట్లు విచారణలో స్పష్టమవుతుంది. జాగ్రత్తలు తీసుకోవడంలో నేతలు అశ్రద్ధ చూపడం, భద్రతను కట్టుదిట్టం చేయాల్సిన పోలీసులు అతి తక్కువ మంది ఉండటం, వచ్చిన వారు కూడా పక్కకి వెళ్లిపోవడం జరిగింది. ఒకేసారి తోపులాట జరుగుతుండటంతో అధినేత చంద్రబాబునాయుడు ప్రసంగం నిలిపివేసి జాగ్రత్తలు చెపుతున్నప్పటికి పెడచెవిన పెట్టారు. ఈ లోగా జరగాల్సిన ఘోర దుర్ఘటన జరిగిందికందుకూరు పట్టణంలో ఇదేం ఖర్మ కార్యక్రమానికి చంద్రబాబు హారయ్యారు. భారీ ర్యాలీ నిర్వహిం చారు. అయితే ఇందుకోసం స్థానిక టిడిపి నేతలు వారం క్రితం మున్సిపల్, పోలీసు అధికారులకు అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నారు. అనువు కానిచోట ఈ రోడ్డు షో ఏర్పాటుచేయడం, అధికా రులు కూడా చూడకుండా అనుమతి ఇవ్వడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. మరో వైపు వైఎస్సార్సీ, టిడిపి నేతలు విమర్శలు.. ఆరోపణలకు తావిచ్చారు. ఎవ్వరికి వారు మీదే బాధ్యత అంటూ ఆరోపణలకు దిగారు. ఏది ఏమైనా బాధితుల కుటుంబాల్లో ఈ సంఘటన విషాదాన్ని నింపాయి. కందుకూరు సంఘటన జాతీయ స్థాయి చర్చకు తావు అయింది. సాక్షాత్తు ప్రధానినరేంద్రమోడీ ఈ ఘటనపై స్పందించారు. మృతి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఒక్కొక్కరికి రూ.2లక్షలు ఆర్థిక సాయం ప్రకటించారు. క్షతగాత్రులకు రూ.50వేలు చొప్పున అందిస్తానని ప్రకటించారు. అలాగేరాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ సంఘటన వివరాలు తెలుసుకుని మృతిచెందిన వారికి ఒక్కొక్కరికి రూ.2లక్షలు ఆర్థిక సాయం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. వెనువెంటనే అధికారులను కందుకూరు పంపించారు. విచారణ చేపట్టేదానికి ఆదేశాలుఇచ్చారు. కాగాటిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు తన పర్యటనను నిలుపుదల చేసుకుని గురువారం చనిపోయిన కార్య కర్తల ఇళ్లకు స్వయంగా వెళ్లారు. అంత్యక్రియల్లో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. స్వయంగా మృతదేహాన్ని పాడిమోశారు. ఒక్కో కుటుంబానికి పార్టీ తరుపునతో పాటు విరాళాల ద్వారా సేకరించిన ఒక్కొక్క మృతుని కుటుంబానికి రూ.25లక్షలు అందిస్తున్నట్లు చెప్పారు. స్వయంగా రూ.15లక్షల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు తొలి విడతగా అందించారు. గుడ్లూరు, ఉలవ పాడు, కందుకూరు మండలానికి చెందిన చనిపో యిన బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిం చడం జరిగింది. అయితే ఈ దుర్ఘటనపై రాజకీయ పార్టీలు రాబోవు రోజుల్లో చేపట్టే ప్రచారాలపై ప్రభావం చూపుతుంది. నిర్వాహకులు, అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం ఈ వైఫల్యం జరిగినట్లు చెప్తున్నారు. నేతలు ర్యాలీ కోసం భారీ జనసమీకరణ చేసినా అందుకు తగిన ప్రదేశం సరిగ్గా ఎంపిక చేయలేకపోయారు. పెద్దరోడ్డుపై రోడ్డు షో ఏర్పాటు చేసినా, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి రోడ్డును కుదించారు. పైగా రాత్రి వేళ కావడంతో చంద్రబాబు ప్రసంగం వినడానికి వచ్చిన వారు ఈ ఫ్లెక్సీలు వల్ల అంత రాయం ఏర్పడింది ఆయనను చూడడానికి ఒకరికి ఒకరు తోసుకున్నారు. ముందు నిలబడ్డ వారు తోపులాటకు రోడ్డుపై బోల్తా పడ్డారు. ఒకరిపై ఒకరు పడటం, అరుపులు కేకలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. అక్కడ ఏదో జరుగుతుందని భయంతో వెనక్కి వెళ్లే ప్రయత్నంలో భారీగా తొక్కిసలాట చోటుచేసుకుంది. అప్పటికే కింద పడిన వారు లేవలేకపోయారు. తప్పించుకోవడానికి గత్యంతరం లేకుండా పోయింది. 8మంది రోడ్డుపైనే ప్రాణాలు విడిచారు. అయితే 20మందికిపైగా గాయాలు అయ్యాయి. వారిని సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆ సమయంలో భద్రత కోసం వచ్చిన పోలీసులు అతి తక్కువ ఉండటం గమనార్హం. వారు నియంత్రణ చేయలేకపోయారు. దీంతో ఈ ప్రమాదం పెద్దఎత్తున సంభవించింది. పైగా మాజీ ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబునాయుడు వచ్చినా తగినంత మంది సిబ్బందిని నియమించ లేదు. కనీసం వేలాది మంది జనం వస్తున్నారన్న విషయం పోలీసు అధికారులకు తెలిసినా.. పెద్దఎత్తున భద్రతా చర్యలు చేపట్టలేకపోయారు. మరో వైపు స్థానిక టిడిపి నేతల అత్యుత్సాహం, ర్యాలీ, విపరీతంగా జనం రావడం, నిలబడటానికి వీలు లేకపోవడం ఈ సంఘటనకు కారణం అనేది విచారణ చేపట్టిన రెవెన్యూ, పోలీసు ఉన్నతాధికారులు చెప్తున్నారు. గురువారం నెల్లూరు ఎస్పీ విజయరావు, గుంటూరు పోలీసు రేంజ్ ఐజీ త్రివిక్రమవర్మ, నెల్లూరు జేసీ, కందుకూరు సబ్ కలెక్టర్, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. 170 సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. విచారణలో పలు విషయాలు వెల్లడిస్తామని పోలీసులు ప్రకటించారు. కాగా ఈ ఘటనపై వైఎస్సార్సీ రాష్ట్ర నేతలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి స్వయంగా సంతాపం వెలిబుచ్చారు. జనసేన నేత పవన్ కళ్యాణ్, బీజేపీ అధ్యక్షులు సోము వీర్రాజు, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెంన్నాయుడు, జాతీయ కార్యదర్శి నారా లోకేష్, సిపిఎం, సిపిఐ నాయ కులు ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో క్యాలండర్ల ఆవిష్కరణ దృశ్యం

## భక్తులకు సంపూర్ణ సమాచారం

# అందించే దేవస్థానం క్యాలండర్

### ధర్మకర్తల మండలి చైర్మన్

**శ్రీకాళహస్తి, డిసెంబరు 29 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని భక్తులకు అందించాలనే లక్ష్యంతో 'శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం క్యాలండర్‌ను' రూపొందించామని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. గురు వారం గురుదక్షిణామూర్తి ఆలయం ఎదురుగా 2023 సంవత్సరం క్యాలండర్‌ను ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు.ఆలయ కార్యనిర్వ హణాధికారి వికె సాగర్‌బాబు పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ఆలయ అర్చకులు, వేదపండితులు, ధర్మకర్తల మండలి సభ్యులు, ప్రత్యేకాహ్వానితులు హాజరయ్యారు.ఈ సందర్భంగా చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ 2019లో శాసనసభ్యుడుగా బియ్యపు మదుసూధన రెడ్డి గెలిచినతరువాత దేవాలయం అభివృద్ధితో పాటు భక్తుల భాగస్వామ్యానికి అత్యధిక ప్రాధా న్యత ఇచ్చారన్నారు. తాము ఈ ఏడాది మార్చి 1న ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా ప్రమాణ స్వీకారం చేసామన్నారు. శాసనసభ్యుని సూచనలు సహకా రంతో ధార్మిక కార్యక్రమాలతో పాటు ఆలయాభి వృద్ధికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంటు న్నామని వివరించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని అన్ని అనుబంధఆలయాలకు మహర్దశ కల్పిం చుటకు చర్యలు తీసుకుంటున్నామని శ్రీనివాసులు వివరించారు. ఏడాదంతా శ్రీకాళహస్తీశ్వరుని సమా చారం భక్తులకు అందించాలనే లక్ష్యంతో ఈ ఏడాది క్యాలండర్‌లో సేవలు, పూజల, భక్తులకు సదుపా యాల గురించి పొందుపరచామని వివరించారు. అంతేకాక స్వామి అమ్మవార్ల చక్కటి ఫోటోలను భక్తులకు అందించాలనే లక్ష్యంతో రూపకల్పన చేసామన్నారు. శ్రీకాళహస్తీశ్వరుని క్యాలండర్ ప్రతి ఇంటిలో ఉండేలా తీర్చిదిద్దామన్నారు.
క్యాలండర్ ధర రూ.150గా ఖరారు చేసినట్లు చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. భక్తులకు అందుబాటులో ఉండే విధంగా ఆలయా ధికారులు చర్యలు తీసుకున్నారు.ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు మాట్లాడుతూ తిరుమల తరహాలో శ్రీకాళహస్తీశ్వరుని క్యాలండర్‌ను రూపొందించా మన్నారు. భక్తులకు కావాల్సినన్ని క్యాలండర్‌లను అందుబాటులో ఉంచామన్నారు. ఒక క్యాలండర్‌ధర రూ.150లుగా ఖరారు చేసామన్నారు.శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబందించిన సమగ్ర సమాచారంతో రూపొందించిన2023 క్యాలండర్‌ను మేధా గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద ఆవిష్కరణ కార్యక్రమాలు ఏర్పాటుచేసారు. ఆలయ వేదపండి తులు వేద మంత్రాలు పఠిస్తుండగా అర్చకులు విశేష పూజలు జరిపారు. తరువాత చైర్మెన్ అంజూరుతారక శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా శాసన సభ్యుడు బియ్యపుమధుసూధనరెడ్డి తనయుడు బియ్యపు ఆకర్షరెడ్డి హాజరయ్యారు.పాలకమండలి సభ్యురాలు పసల సుమతి, ప్రత్యేకాహ్వానితులు జూలుగంటి సుబ్బారావు,వైకాపాకుచెందిన పాల మంగళం రవి, వెంకటసుబ్బయ్య, సెన్నీరు కుప్పం శేఖర్, గణేష్, పత్తిమణి,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

**సమాచార లోపం:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో అధికారులు ఏర్పాటు చేస్తున్న కార్యక్రమాలు మీడియాకే కాదు ధర్మకర్తల మండలికి కూడా అందటం లేదనే అసంతృప్తి చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో గురువారం క్యాలండర్ల ఆవిష్కరణ గురువారం మధ్యాహ్నం వరకు ధర్మకర్తల మండలి చైర్మెన్‌కే తెలియదంటే ఇక ఇక్కడ పాలన తీరు అర్థమౌతుంది.


## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
## స్పెషల్ కలెక్టర్, శ్రీశైలం ప్రాజెక్ట్, కర్నూలు వారి ఉత్తర్వులు

ఫారం నెం.7

డిక్లరేషన్

నెంబర్ ఆర్.సి.A4/17/2022 తేది: 29.12.2022

(సెక్షన్ 19(1) ఎపి ఆర్ యఫ్ సి టి ఎల్ ఎ ఆర్ మరియు ఆర్ చట్టం 2013 మరియు నియమము 25(1) మేరకు ఇందు మూలముగా పై చట్టం లోని సెక్షన్ 19(1) ప్రకారం సంక్రమించిన అధికారాలను అనుసరించి, స్పెషల్ కలెక్టర్, శ్రీశైలం ప్రాజెక్టు, కర్నూలు వారు ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన కర్నూలు జిల్లా **కోసిగి** మండలము **సాతానూర్** గ్రామములో ఉన్న 6.48 ఎకరాలు విస్తీర్ణంగా భూమిని ప్రజాహిత కార్యాలకు అనగా రాజోలిబండ మళ్లింపు పథకం క్రింద, పైపులైన్ నిర్మాణం నిమిత్తం భూసేకరణ అవసరమైయున్నదని ప్రకటించుచు, ఇదే చట్టంలోని విభాగం 15 మేరకు ఆసక్తిగల వ్యక్తుల నుంచి ఎటువంటి అభ్యంతరములు లేవనియు మరియు రిక్వైరింగ్ బాడీ అనగా కార్యనిర్వాహక ఇంజనీర్, జలవనరుల శాఖ వారు సదరు భూసేకరణకు కావలసిన నిధులు డిపాజిట్ చేసినందువలన ఈ క్రింది కనబరచిన షెడ్యూలు దాఖలు భూమికి డిక్లరేషన్ ఇవ్వడమైనది.

డిక్లరేషన్

2013 వ సంవత్సరం చట్టంలోని సెక్షన్ 19(1) కేంద్ర చట్టం 30/2013 క్రింద స్పెషల్ కలెక్టర్, శ్రీశైలం ప్రాజెక్టు, కర్నూలు వారు ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన 6.48 ఎకరాలు విస్తీర్ణం గా భూమిని ప్రజాహిత కార్యాలకు అనగా రాజోలిబండ మళ్లింపు క్రింది పైపులైన్ నిర్మాణం ద్వారా కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంత ప్రజలకు త్రాగు మరియు సాగు నీరు సదుపాయం కల్పించు నిమిత్తం అవసరమని ప్రకటించినారు.

షెడ్యూలు

మండలం: కోసిగి గ్రామము: సాతానూర్

| వరుస సంఖ్య | సర్వే నెం. | మొత్తం విస్తీర్ణం | వర్గీకరణ | భూ సేకరణ విస్తీర్ణం | పట్టాదారు/అనుభవదారు వివరాలు | దిక్కులు: తూర్పు | పడమర | ఉత్తరం | దక్షిణం | చెట్లు మరియు కట్టడముల వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 215/A3B | 0.15 | ఇ.పు | 0.15 | జి రాధా భర్త బాలకృష్ణ | 214 | 216 | 210 | 217 | బోరు నీటి ద్వారా సాగు |
| 2 | 217/A3B | 0.19 | ఇ.పు | 0.16 | హైమవతి భర్త నరసప్ప | 214 | 216 | 215 | 218 | బోరు నీటి ద్వారా సాగు |
| 3 | 218/3B | 0.23 | స.పు | 0.17 | కె. ఉంబ్రమ్మ భర్త మల్లేశ్ | 219 | 216 | 217 | 220 | బోరు నీటి ద్వారా సాగు |
| 4 | | | | 0.06 | పాండురాజు తండ్రి చిన్న నర్సయ్య | | | | | |
| 5 | 219/2 | 0.19 | స.పు | 0.06 | రూపనందిని భర్త వేణుగోపాల్ | 224 225 | 218 | 214 | 220 | బోరు నీటి ద్వారా సాగు |
| 6 | | | | 0.13 | భీమయ్య తండ్రి ఉలిగయ్య | | | | | |
| 7 | 220/3B | 0.12 | స.పు | 0.12 | శాంతమ్మ భర్త వీరేశ్ | 224 | 216 | 218 219 | 221 222 | బోరు నీటి ద్వారా సాగు |
| 8 | 222/2 | 0.40 | స.పు | 0.09 | శాంతమ్మ భర్త వీరేశ్ | 223 | 221 | 220 | 388 | బోరు నీటి ద్వారా సాగు |
| 9 | | | | 0.31 | 1. సిద్దప్ప తండ్రి ఈరాన్న 2. లక్ష్మన్న తండ్రి ఈరాన్న | | | | | |
| 10 | 388/B2 | 0.62 | స.పు | 0.31 | గడిరి అయ్యన్న తండ్రి మల్లన్న | 223 | 389 | 222 | 387 | బోరు నీటి ద్వారా సాగు |
| 11 | | | | 0.31 | రామలింగమ్మ భర్త ఈరాన్న | | | | | |
| 12 | 387/A2 | 0.12 | స.పు | 0.12 | గోవిందమ్మ భర్త దొడ్డి నరసప్ప | 223 | 391 | 388 | 386 | బోరు నీటి ద్వారా సాగు |
| 13 | 386/A2 | 0.65 | స.పు | 0.32 | పాండురాజు తండ్రి చిన్న నరసయ్య | 384 385 | 392 | 387 223 | 232 382 | |
| 14 | | | | 0.33 | సురేశ్ తండ్రి ఉలిగయ్య | | | | | |
| 15 | 382/A1B | 0.49 | ఇ.పు | 0.16 | ఈరాన్న తండ్రి జగన్నాథ్ గౌడ్ | 383 380 | 393 | 384 386 | 381 | 1 వేప చెట్టు |
| 16 | | | | 0.16 | గిరిబాబు తండ్రి జగన్నాథ్ గౌడ్ | | | | | |
| 17 | | | | 0.17 | హుసేని తండ్రి జగన్నాథ్ గౌడ్ | | | | | |
| 18 | 382/A3B | 0.33 | ఇ.పు | 0.09 | నాగేశ్ తండ్రి సోమయ్య | | | | | |
| 19 | | | | 0.08 | వీరేశ్ తండ్రి సోమయ్య | | | | | |
| 20 | | | | 0.08 | దేవంద్ర తండ్రి సోమయ్య | | | | | |
| 21 | | | | 0.08 | దేవదాస్ తండ్రి సోమయ్య | | | | | |
| 22 | 422/B3B | 0.42 | స.పు | 0.17 | లలితమ్మ భర్త మూకయ్య | 424 425 | 421 | 381 | 423 | బోరు బావి ద్వారా సాగు 1 నీలగిరి 3 వేప 1 కొబ్బరి చెట్టు & 1 మడ్ ట్యాంక్ |
| 23 | | | | 0.21 | కె. తిమ్మప్ప తండ్రి సిద్దయ్య | | | | | బోరు నీటి ద్వారా సాగు 1 వేప & 1 మామిడి చెట్టు |
| 24 | | | | 0.04 | కె. రామిరెడ్డి తండ్రి సిద్దయ్య | | | | | బోరు నీటి ద్వారా సాగు |
| 25 | 423/A2 | 0.09 | స.పు | 0.09 | కె. రామిరెడ్డి తండ్రి సిద్దయ్య | 425 | 421 | 422 | 427 | బోరు నీటి ద్వారా సాగు |
| 26 | 425/A2 | 0.03 | ఇ.పు | 0.03 | కె. రామిరెడ్డి తండ్రి సిద్దయ్య | 426 | 423 | 424 | 427 | బోరు నీటి ద్వారా సాగు |
| 27 | 425/C2 | 0.43 | ఇ.పు | 0.43 | బరికి నరసమ్మ భర్త రామయ్య | | | | | బోరు నీటి ద్వారా సాగు |
| 28 | 425/D2 | 0.01 | ఇ.పు | 0.01 | ఎమ్. నరసప్ప తండ్రి ఈరాన్న | | | | | బోరు నీటి ద్వారా సాగు & షెడ్ |
| 29 | 427/A3B | 0.50 | స.పు | 0.13 | బి.టి. చంద్ర తండ్రి రామన్న | 428 | 420 | 423 425 426 | 447 448 | |
| 30 | | | | 0.13 | బి.టి. మహాదేవ తండ్రి రామన్న | | | | | |
| 31 | | | | 0.13 | బి.టి. శివప్ప తండ్రి పెద్ద మారేన్న | | | | | |
| 32 | | | | 0.11 | బి.టి. మహాదేవప్ప తండ్రి పెద్ద మారేన్న | | | | | |
| 33 | 427/B2 | 0.05 | స.పు | 0.05 | బి.టి. బసవరాజు తండ్రి ఉరుకుందు | | | | | బోరునీటి ద్వారా సాగు & 1 మడ్ ట్యాంక్ |
| 34 | 448/C2 | 0.02 | స.పు | 0.02 | చోడయ్య | 447 | 460 461 | 427 | 449 | 1 కొట్టం |
| 35 | 447/2 | 0.41 | స.పు | 0.41 | జి. నాగమ్మ భర్త లింగప్ప | 452 | 448 | 427 428 | 451 | బోరు నీటి ద్వారా సాగు |
| 36 | 451/2 | 0.16 | స.పు | 0.09 | వై. బసవరాజు తండ్రి చిన్న నరసప్ప | 452 | 449 | 447 | 450 | బోరు నీటి ద్వారా సాగు |
| 37 | | | | 0.07 | వై. బీముడు తండ్రి చిన్న నరసప్ప | | | | | |
| 38 | 450/2 | 0.25 | స.పు | 0.03 | వై. బీముడు తండ్రి చిన్న నరసప్ప | 452 453 | 449 | 451 | 457 | బోరు నీటి ద్వారా సాగు |
| 39 | | | | 0.22 | వై. నరసమ్మ భర్త సీదానంద | | | | | |
| 40 | 457/2B | 0.65 | స.పు | 0.53 | మారేన్న తండ్రి ఉలిగయ్య | 453 | 456 458 | 450 449 | 455 454 | బోరు నీటి ద్వారా సాగు, 2 బోర్ 1 మడ్ ట్యాంక్ 1 బొప్పాయి 2 వేపచెట్లు పైప్‌లైన్ & పూల చెట్లు |
| 41 | | | | 0.12 | మహాదేవప్ప తండ్రి మారేన్న | | | | | |
| | | | TOTAL | 6.48 | | | | | | |

పై భూములను వివరించు పటము ఆసక్తి కలిగిన వ్యక్తులు కార్యాలయపు పనిగంటలలో తనిఖీచేయు నిమిత్తము ప్రత్యేక ఉప కలెక్టరు(భూ.సే) హంద్రీ నీవా సుజల స్రవంతి, విభాగము-3, కర్నూలు వారి కార్యాలయము నందు ఉంచబడినది.
ఈ భూసేకరణ ద్వారా పునరావాసము మరియు పునరుపాధికి ప్రభావితమగు కుటుంబములు ఏవియును లేనందువలన పునరావాస ప్రాంతమును గుర్తించు అవసరము లేదు. సదరు పట్టాదారులకు చెందిన కొంత భూమి మాత్రమే భూసేకరణ చేయబడుచున్నది.

**సం/- శ్రీమతి కె. అనురాధ, M.A., స్పెషల్ కలెక్టర్ (FAC), శ్రీశైలం ప్రాజెక్ట్, కర్నూలు**


# జనవరి 2న మళ్లీ భక్తుల సేవకు!

## ఇఓగా ధర్మారెడ్డి మలివిడత బాధ్యతలు

**తిరుమల, డిసెంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఇఓ ఎవి ధర్మారెడ్డి సెలవు ముగించుకుని తిరిగి 2023 జనవరి 2వతేదీ బాధ్యతలు చేపట్టనున్నారు. ఆయన ప్రస్తుతం కుటుంబంలో జరిగిన పుత్రశోకంతో 12రోజులు వ్యక్తిగత సెలవులో ఉన్నారు. ఆయన సెలవులు ముగించు కుని జనవరి 2వతేదీ తిరిగి యధావిధిగా పూర్తి స్థాయిలో ఇఓగా బాధ్యతలు చేపట్టనున్నారు. 2వతేదీ వైకుంఠ ఏకాదశి పర్వదినంనుంచి పదిరోజులు వైకుంఠ ద్వార దర్శనాలు కల్పిస్తున్న విషయం విదితమే. ఈ పదిరోజులు ఆయన అటు భక్తులకు ఇటు టిటిడి ఉద్యోగులకు వారి కుటుంబసభ్యులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పిం చడంపై చర్యలు తీసుకుంటారు.

# శివయ్య సేవలో అశ్వనినాచప్ప



**శ్రీకాళహస్తి, డిసెంబరు 29 ప్రభాతవార్త:** దక్షిణకైలాసంగా ప్రఖ్యాతి గాంచిన అథ్లెటిక్స్ క్రీడా కారిణి,నటి ఆశ్వని నాచప్ప గురువారం శ్రీకాళ హస్తీశ్వరుని దర్శించుకున్నారు. ఆమెతో పాటు క్రికెట్ దిగ్గజం శ్రీకాంత్ కృష్ణమాచారి వచ్చారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన ప్రతిసారి ఆశ్వని నాచప్ప శ్రీకాళహస్తీశ్వరుని సేవకు వస్తారు.ఈ నేపథ్యంలో గురువారం ఆమె వచ్చారు. ఆమెకు ఆలయ మర్యాదలతో ఆలయాధికారి వికె సాగర్ బాబు సారథ్యంలో ఘన స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం తరువాత గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వారికి వేద పండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.ఇఓ వికె సాగర్‌బాబు స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు.

# ఉద్యోగుల పట్ల వివక్ష చూపొద్దు!

## వైకుంఠ ఏకాదశిన దర్శన భాగ్యం కల్పించండి

### టిటిడి ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ

**తిరుపతి, డిసెంబరు 29 ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠ ద్వార దర్శనాల్లో భాగంగా జనవరి 2వతేదీ వైకుంఠ ఏకాదశి, 3నద్వాదశి పర్వదినాల్లో దర్శనం కల్పించే రోజుల్లో టిటిడి ఉద్యోగులు వారి కుటుంబసభ్యులకు వైకుంఠ ఏకాదశిన దర్శనం కల్పించేవారని, అయితే ఈసారి ఏకాదశిన దర్శనం కల్పించకపోగా ఉన్న దర్శన సౌకర్యాలను తొల గించి, రేషన్ విధానంలో రోజూ 2వేలమందిని పంపుతామని సర్క్యులర్ ఇవ్వడం మంచిదికాదని ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ తీవ్రంగా వ్యతిరేకించింది. రెండురోజుల వైకుంఠ ద్వార దర్శనం అనుమతించే రోజుల్లో ఉద్యోగులకు మహద్వారం నుండి దర్శన సౌకర్యం ఉండేదని, అలాగే కుటుంబసభ్యులకు వైకుంఠం క్యూకాంప్లెక్స్ ద్వారా సర్వదర్శనం సమయంలో నిత్యం పంపించే వారని పేర్కొన్నారు. ఆసౌకర్యం తొలగించి ఉద్యోగి రెఫరల్‌పై రెండు సార్లు 10మందికి అవకాశం ఉండేదన్నారు. గతంలో ఉన్న విధానాలను తిరిగి యధావిధిగా కొనసాగించి , జారీ చేసిన సర్క్యులర్‌లో మార్పులుచేసి ఉద్యోగులకు వారి కుటుంబసభ్యులకు, రెఫరల్‌పై బంధువులుకు, స్నేహితులకు దర్శనాలు కల్పించాలని టిటిడి ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీ నర్, నాయకులు కంపల వెంకటరమణారెడ్డి, గోల్కొండ వెంకటేశం, ఎం.నాగార్జున, ఎస్.కల్పన, కె.ఇందిరా,ఎం.ప్రసాద్‌రావు,జె.భాస్కర్, గుణశేఖర్, రత్నప్రభాకర్, వెంకటరమణ, కృష్ణమూర్తి ,రెడ్డప్ప తదితరులు డిమాండ్ చేశారు.

